## 86వ అధ్యాయం

# ٨٦ ـ بَابُ الْوَفَاءِ بِالْعَهْدِ وَإِنْجَازِ الْوَعْدِ

# వాగ్దాన పాలన

قال الله تعالى: ﴿ وَأَوْفُوا بِالْعَهْدِ إِنَّ الْعَهْدَ كَانَ مَسْئُولًا ﴾ [الإسراء: ٣٤]. وقال تعالى: ﴿ وَأَوْفُوا بِعَهْدِ اللَّهِ إِذَا عَاهَدتُّمْ ﴾ [النحل: ٩١]. وقال تعالى: ﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَوْفُوا بِالْعُقُودِ ﴾ [المائدة: ١]. وقال تعالى: ﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لِمَ تَقُولُونَ مَا لَا تَفْعَلُونَ ۝ كَبُرَ مَقْتًا عِندَ اللَّهِ أَن تَقُولُوا مَا لَا تَفْعَلُونَ ﴾ [الصف: ٢-٣].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు:

"చేసిన వాగ్దానాన్ని నెరవేర్చండి. నిస్సందేహంగా వాగ్దానం విషయంలో మీరు సమాధానం చెప్పవలసి ఉంటుంది." *(అల్ ఇస్రా : 34)*

"మీరు అల్లాహ్‌తో ఏదయినా వాగ్దానం చేసివుంటే ఆ వాగ్దానాన్ని నెరవేర్చండి." *(అన్ నహ్ల్ : 91)*

"విశ్వాసులారా! మీరు చేయని విషయాన్ని చేస్తాము అని చెబుతారెందుకు? మీరు చేయని దానిని చేస్తాము అని చెప్పటం అల్లాహ్ దృష్టిలో అత్యంత అప్రియమైన విషయం." *(అస్ సఫ్ : 2, 3)*

**వివరణ :**

ప్రమాణాలు లేక వాగ్దానాల్లో రెండు రకా లున్నాయి. అందులో ఒకటి, మనుషులు పరస్పరం చేసుకునే వాగ్దానాలు, ప్రమాణాలు. దైనందిన జీవితంలో మానవుల మధ్య జరిగే లావాదేవీలు, వ్యవహారాలన్నీ కూడా దాని క్రిందికే వస్తాయి. ఇకపోతే రెండవ రకమైన వాగ్దానం, మనిషి తాను పుట్టకముందు తను ఒక్క దేవుణ్ణి మాత్రమే పూజిస్తానని అల్లాహ్‌తో చేసిన వాగ్దానం. దాన్నే "అలస్తు వాగ్దానం" అని అంటారు. అదేవిధంగా మనిషి విశ్వసించి నప్పుడు కూడా తను దైవాదేశాలకు అను గుణంగా నడుచుకుంటానని వాగ్దానం చేస్తాడు. మనిషి ఈ రెండు రకాల ప్రమాణాల్ని, వాగ్దానాలను నెరవేర్చాలని షరీఅత్ ఆదేశి స్తోంది.

٦٨٩ ـ عن أبي هريرةَ رضي الله عنه، أنَّ رسولَ الله ﷺ قال: «آيَةُ المُنَافِقِ

689. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : కపట విశ్వాసికి మూడు లక్షణాలుంటాయి.

ثَـلاثٌ: إِذَا حَـدَّثَ كَـذَبَ، وَإِذا وَعَـدَ أَخْلَفَ، وَإِذَا اؤْتُمِنَ خَانَ» متفقٌ عليه. زَادَ فِي روايـةٍ لمسلـم: «وَإِنْ صَـامَ وَصَلَّى وَزَعَمَ أَنَّهُ مُسْلِمٌ».

- అతను మాట్లాడితే అబద్ధం చెబుతాడు.
- ఏదయినా వాగ్దానం చేస్తే దాన్ని భంగపరుస్తాడు.
- అతని దగ్గర ఏదయినా వస్తువు అప్పగింత (అమానతు)గా పెడితే అందులో నమ్మకద్రోహానికి పాల్పడతాడు. *(బుఖారీ - ముస్లిం)*

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో, "అతను ఉపవాసాలు పాటిస్తూ, నమాజులు చేస్తూ తాను ముస్లింనని ప్రకటించుకున్నా సరే!" అన్న వాక్యం అదనంగా ఉంది.

٦٩٠ ـ وعن عبدِ اللهِ بنِ عمرِو بنِ العاصِ رضي الله عنهما، أَنَّ رَسُولَ اللهِ ﷺ قال: «أَرْبَعٌ مَنْ كُنَّ فِيهِ كَانَ مُنَافِقاً خَالِصاً. وَمَنْ كَانَتْ فِيه خَصْلَةٌ مِنْهُنَّ كَانَتْ فيه خَصْلَةٌ مِنَ النِّفَاقِ حَتَّى يَدَعَهَا: إِذَا اؤْتُمِنَ خَانَ، وَإِذا حَدَّثَ كَذَبَ، وَإِذا عَاهَدَ غَدَرَ، وَإِذَا خَاصَمَ فَجَرَ» متفقٌ عليه.

690. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: ఈ (క్రింద పేర్కొనబడే) నాలుగు లక్షణాలు ఎవరిలోనయినా ఉంటే అతను పచ్చి కపటి అని అనుకోవాలి. (అన్నీ లేక పోయినా) వాటిలో ఏ ఒక్క లక్షణమున్నా దాన్ని విడనాడనంతవరకూ అతనిలో ఒక కపట లక్షణమున్నట్లు భావించాలి.

- అప్పగింతలో ద్రోహానికి పాల్పడటం.
- మాట్లాడితే అబద్ధం చెప్పటం.
- వాగ్దానం చేసి మోసానికి పాల్పడటం.
- కొట్లాడినప్పుడు తిట్లపురాణం మొదలెట్టడం. *(బుఖారీ - ముస్లిం)*

(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని ప్రమాణాలు, మొక్కుబడుల ప్రకరణం)

## ముఖ్యాంశాలు

మనసులో ఇస్లాం పట్ల వైరాన్ని, అక్కసును దాచిపెట్టుకొని పైకి మాత్రం తాము ముస్లింల మని చెప్పుకునే కుటిల స్వభావాన్ని 'కపట విశ్వాసం' అని అంటారు. దైవప్రవక్త (సల్లం) హయాంలో ఇలాంటి కపటులు చాలామంది ఉండేవారు. వారిలో పై హదీసులో సూచించబడిన లక్షణాలు కొట్టొచ్చినట్లు కనిపించేవి. కాని వారి మనసుల్లో ఉన్న కుళ్ళును ముస్లింలెవరూ తెలుసుకోలేకపోయేవారు. ఆఖరికి దైవప్రవక్త (సల్లం)కు కూడా తన సాహచర్యంలో ఉంటున్నవారిలో కపట విశ్వాసుల్ని కనిపెట్టడం కష్టంగా ఉండేది. అయితే దేవుడు తన ప్రవక్తకు 'వహీ' వాణి ద్వారా నికార్సయిన ముస్లింలెవరో, కపట ముస్లింలెవరో తెలియజేశాడు. కాని ఈ రోజుల్లో కపట విశ్వాసుల్ని కనిపెట్టే విశ్వసనీయమైన మార్గాలేవీ లేవు. అయినప్పటికీ వారి నడవడికలో కాపట్య లక్షణాలు ప్రస్ఫుటమవుతుంటాయని, దానిద్వారా కపటుల్ని గుర్తించవచ్చని హదీసులు ఉద్ఘాటిస్తున్నాయి.

పండితుల అభిప్రాయం ప్రకారం కాపట్యం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి, విశ్వాసంలో కాపట్యం. రెండోది, ఆచరణాత్మకమైన కాపట్యం. విశ్వాసంలో కాపట్యమంటే, మనసులో దైవతిరస్కార భావాన్ని దాచిపెట్టుకొని పైకి దైవంపై విశ్వాసాన్ని ప్రకటించటం. నేడు ముఖ్యంగా కమ్యూనిస్ట్, సెక్యులర్ భావాలుగల ముస్లిం ఇళ్ళల్లో పుట్టేవారు ఇలాంటి విశ్వాసులే అయి ఉంటారు. ఇకపోతే రెండవ రకమైన కాపట్యం ఏమిటంటే, మనసులో స్వచ్ఛమైన విశ్వాసమున్నప్పటికీ ఆచరణలో కపటచేష్టలు జరిగిపోతుంటాయి. దురదృష్టవశాత్తూ నేడు ముస్లింలలో చాలా మంది ఈ ఆచరణాత్మకమైన కపటరోగానికే గురై ఉన్నారు. అల్లాహ్ అన్ని రకాల కాపట్య స్వభావాల నుండి మన మనసుల్ని ప్రక్షాళనం చేయుగాక!

691. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) నాతో, "బహ్రైన్ నుండి ధనం గనక వస్తే నేను నీకు ఇంతింత ఇస్తాను" అని అన్నారు. కాని ఆయన జీవించి ఉన్నంతవరకూ బహ్రైన్ నుండి ధనం రాలేదు. ఆఖరికి ఆయన ఇహలోకం వీడిపోయారు. ఆ తర్వాత బహ్రైన్ నుండి ధనం వచ్చింది. అప్పుడు (ఖలీఫాగా ఉన్న) హజ్రత్ అబూబక్ర్ (రజి), "దైవప్రవక్త (సల్లం) ఎవరికయినా ఏదయినా ఇస్తానని వాగ్దానం చేసి ఉంటే లేదా ఆయన

٦٩١ - وعن جابرٍ رضي الله عنه قال: قال لِي النبيُّ ﷺ: «لَوْ قَدْ جَاءَ مَالُ الْبَحْرَيْنِ أَعْطَيْتُكَ هٰكَذَا وَهٰكَذَا وَهٰكَذَا» فَلَمْ يَجِيءْ مَالُ الْبَحْرَيْنِ حَتَّى قُبِضَ النَّبِيُّ ﷺ، فَلَمَّا جَاءَ مَالُ الْبَحْرَيْنِ أَمَرَ أَبُو

بكرٍ رضي الله عنه فنَادَى : مَنْ كَانَ لَهُ عِنْدَ رسولِ الله ﷺ عِدَةٌ أَوْ دَيْنٌ فَلْيَأْتِنَا. فَأَتَيْتُهُ وَقلتُ لَهُ: إنَّ النَّبِيَّ ﷺ قالَ لِي كَذَا وَكَذَا، فَحَثَى لِي حَثْيَةً، فَعَدَدْتُهَا، فَإِذَا هِيَ خَمْسُمِائَةٍ، فقال لي: خُذْ مِثْلَيْهَا. متفقٌ عليه.

ఎవరికైనా ఋణపడి ఉంటే వాళ్లంతా నా దగ్గరికి వచ్చి (తమ హక్కుల్ని) వసూలు చేసుకోవచ్చు" అంటూ అధికారికంగా ఒక ప్రకటన గావించారు. ఆ ప్రకటన విని నేను అబూబక్ర్ (రజి) దగ్గరికెళ్ళి, "దైవప్రవక్త (సల్లం) నాతో ఈ ఈ మాటలు చెప్పార"ని అన్నాను. అప్పుడాయన దోసిలి నిండా నాణాలు తీసి నాకిచ్చారు. నేను వాటిని లెక్కపెట్టి చూస్తే అవి అయిదొందలు తేలాయి. ఆ తర్వాత ఆయన నాతో, "ఇంకా కావాలంటే వాటికి రెట్టింపు తీసుకో" అని అన్నారు. *(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని సాక్ష్యాధారాల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్టతల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) 'హాకజా, హాకజా, హాకజా' (ఇంతింత) అని మూడుసార్లు అన్నారు. ఆ సమయంలో ఆయన మూడుసార్లు దోసిళ్ళు ఎత్తి చూపారని బుఖారీలోని వేరొక ఉల్లేఖనం చెబుతోంది. అంటే మూడు దోసిళ్ళ నిండా ధనం ఇస్తానన్నారన్నమాట. దాని ప్రకారం హజ్రత్ అబూబక్ర్ (రజి) దైవప్రవక్త (సల్లం) వాగ్దానాన్ని నెరవేరుస్తూ జాబిర్ (రజి)కు మూడు దోసిళ్ళనిండా నాణాలు ఇచ్చారు.

మనిషి తన మరణం తర్వాత అయినా తన వాగ్దానాల్ని, ప్రమాణాల్ని పూర్తిచేయించాలని ఈ హదీసు తాకీదు చేస్తోంది. చావుతో వాగ్దాన బాధ్యత తీరినట్లు కాదు. మనిషి చనిపోయేముందే తన వాగ్దానాలను నెరవేర్చమని తన వారసుల్ని ఆదేశించి వెళ్ళాలి లేదా కనీసం వారసులయినా నైతికవిధిగా భావించి తమ పెద్దల వాగ్దానాలను, ప్రమాణాలను నెరవేర్చాలి. రాజ్యస్థాయిలో చేయబడే వాగ్దానాలను ఆ తరువాత వచ్చే రాజ్యాధికారులు నెరవేర్చవలసి ఉంటుంది. అందుకు హజ్రత్ అబూబక్ర్ (రజి) చేసిన పనిని ఆదర్శంగా తీసుకోవచ్చు.